# 5

# యేసు మోషే మీదను మరియు ధర్మశాస్త్రము మీదను ప్రభువైయున్నాడు

క్రొత్తనిబంధన అంతయు అధికారమును తెలియ చెప్పుకొనుచున్నప్పటికి అది అంతిమ అధికారమని అందరూ అనుకోరు. క్రొత్త నిబంధన యేసు గూర్చి చేసిన ప్రతిపాదనలను గూర్చి గాని లేక అది అందరికి దైవ ప్రేరేపితమైన ఉపదేశమని చెప్పుకొంటుందన్న విషయమును గాని కొందరు ఒప్పుకోరు. మరికొందరు ఈ అర్హతను అంగీకరింతురు గాని ఆచరణస్థాయికి వచ్చేటప్పటికి క్రొత్తనిబంధన యొక్క అధికారమును తిరస్కరింతురు, దాని యొక్క బోధలకు లోబడుటకు తిరస్కరింతురు. బయల్పాటులు క్రొత్తనిబంధన కాలము తరువాత, నేటి అధికారముతో ఇయ్యబడెనని కొందరు ఆరోపింతురు. ఈ అభిప్రాయమును మనము తదుపరి పాఠములో పరిశీలించుదుము. మరి కొందరు పాతనిబంధన విశ్వాసమును, క్రొత్త నిబంధనకు సమానమైన అధికారముగలదని వెదకుచు, వెంబడింతురు. ఈ పాఠమునందు, మనము ఎందుకు అటువంటి ఆచరణ తప్పో చూతుము – ఎందుకు యేసు మోషే మీదను మరియు ధర్మశాస్త్రము మీదను ప్రభువైయున్నాడు.

యేసు మత్తయి 5:17నందు ఈలాగు చెప్పెను, "ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టివేయ వచ్చితినని తలంచవద్దు; నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు" యిక్కడ "నెరవేర్చుట" (fulfill) అను పదము *pleroo* అను గ్రీకు పదము నుండి అనువాదము చేయబడెను, "నెరవేరునట్లు చేయుటకు" అని అర్థము. ఈ పదము ఒక యుగము యొక్క కాలము అంతమును తెలియజేయును, ప్రారంభించబడిన ఒక దాని యొక్క ముగింపై యున్నది. ఒక దానిని ఉద్దేశించబడిన ముగింపునకు తీసుకొని వచ్చుట (ప్రవచనములో ఉన్నట్టుగా), లేదా ప్రారంభమునుండి పౌలు పొందిన ఒకని పనిని పూర్తి చేయుట.[1] ఈ అర్థములన్నియు ఎట్లు యేసు పాతనిబంధనను "నెరవేర్చెనో" అను దాని ఆలోచనకు ఖచ్చితముగా సరిపోయినవై యున్నవి. పౌలు రోమీయులకు 10:4నందు ఈలాగు చెప్పెను, "విశ్వాసించు ప్రతివానికి నీతి కలుగుటకై క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియై యున్నాడు." "సమాప్తి" అని అనువాదము చేయబడిన గ్రీకు పదము *telos* "నెరవేర్చు" అను పదమువలె ఒక దానిని పూర్తిగావించుట యొక్క ఆలోచనకు సంబంధించిన ప్రత్యేకమైన అర్థమును కలిగియున్నవి. ఈ సందర్భములో, ఆలోచన యేమైయున్నదనగా ఒక ఉద్దేశముకొరకై రూపొందించబడిన ఉద్దేశమును పూర్తిగావించుటై యున్నది.[2] క్రీస్తునందు, దేవుడు తన వాగ్దానమును నెరవేర్చెను, పాపము, మరియు దాని యొక్క ప్రభావమునుండి ప్రజలను రక్షించుటకు తన ప్రణాళికను పూర్తి చేసెను.

దేవుడు ఎల్లప్పుడు ప్రజలందరికొరకై అక్కర కలిగియున్నాడని పాతనిబంధన తెలియజేయుచున్నది. అది దేవుని పట్ల గౌరవము మరియు పొరుగువారిపట్ల సరియైన వైఖరివంటి నిత్యమైన నియమములను ఏర్పాటు చేసెను. పాతనిబంధన క్రొత్త నిబంధనలోని

బోధల కొరకై అంతర్గముగా పనిచేసెను. ప్రత్యేకించి కొన్ని పాతనిబంధన నియమములు యిక ఎంత మాత్రమును మనకు వర్తించవు,[3] అవి యేసు యొక్క “చివరి వీలునామా మరియు నిబంధన”చే వినమయించబడెను (హెబ్రీయులకు 9 చూడు). అయితే, యేసు తన అధికారమును బంధించుటకు, విప్పుటకు అనుగ్రహించిన వారిచే ఏర్పరచబడిన నియముమలు అవి ఇంత క్రితమే పరలోకము బంధించిన మరియు విప్పిన నియమములైయున్నవి. (రోమీయులకు 13:8–10 చూడు.) దీనితో పాటు, పాత నిబంధన గ్రంథము దేవుని స్వభావ లక్షణములు గూర్చిన మరియు ప్రజలతో ఆయన సంభాషణలలోని ప్రాముఖ్యమైన సంగతులను వెల్లడిచేయును. పాతనిబంధన క్రైస్తవులకు విలువలేనిది అని మనము చెప్పరాదు. అయితే బుద్ధి చెప్పు పరిధిలో విలువలైనది, కాని క్రైస్తవ విశ్వాస అనుసరణ మరియు బోధన కొరకు అధికారపూర్వకమై ఆమోదం పొందినది కాదు.

## పాతనిబంధన యొక్క పాత్ర

క్రొత్త నిబంధనలో పేర్కొన్న యేసు అధికారము పాత నిబంధన యొక్క ఆజ్ఞల స్థానంలో బదులుగా ప్రవేశపెట్టబడెను. ఈ సత్యమును అంగీకరించుటలో విఫలము చెందుట పాత నిబంధన ఉద్దేశమును అర్థము చేసుకోలేక పోవుటను ప్రతిబింబించును. ఇప్పుడు, మనము పాత నిబంధన పాత్రను గూర్చి చూచుదుము.

పాత నిబంధన ఇశ్రాయేలు దేశముతో సంబంధించినది అని స్పష్టమై యుంటుండగా, ఆ దేశము సమస్త మానవాళికి రక్షకుని తీసుకొని వచ్చుటకు ఎంచుకొనబడును. దేవుడు అబ్రామునకు ఆదికాండము 12:1–3, 7లో మూడు గొప్ప వాగ్దానములు చేసెను. అబ్రాహాము సంతానము గొప్ప జనాంగమగునని మరియు కానాను భూభాగములో జీవింతురని దేవుడు అబ్రామునకు వాగ్దానము చేసెను, దేవుడు ఈ వాగ్దానములు ఇచ్చునప్పుడు అక్కడే అబ్రాము నివసించుచుండెను. అబ్రాము సంతానము ద్వారా సమస్త దేశములు ఒక రోజున ఆశీర్వదించ బడునని దేవుడు ప్రకటించెను.

ఆదికాండము 12వ అధ్యాయమునకు ముందున్న పదకొండు అధ్యాయములు ఎక్కడనుండి ఈ లోకము మరియు ఈ మానవాళి వచ్చెనో మరియు మనము పాపమునుండి రక్షించుటకు ఎందుకు మనకు దేవుడు ఆవశ్యకమో వివరించును. మిగత పాత నిబంధన అంతయు 12వ అధ్యాయము తరువాత అబ్రామునకు దేవుడు చేసిన మూడు వాగ్దానములను ఎట్లు నెరవేర్చెనో చూపించును. పాత నిబంధన క్రొత్త నిబంధనకు మార్గము యేర్పాటు చేయుచుండగా, ఈ వాగ్దాముల యొక్క నెరవేర్పు కొనసాగుచుండును. ఆ వాగ్దానము చేయబడిన దేశము ఇశ్రాయేలు. ఆ దేశము యొక్క స్వగృహము ఆదికాండము 12వ అధ్యాయమునందు స్థిరపడిన అబ్రాము, లేదా అబ్రహాము భూభాగమైయుంది. ఆ దేశమునుండి నజరేయుడైన యేసు వచ్చెను, ఆయన ద్వారా దేవుడు సమస్త ప్రజలను ఆశీర్వదించెను. యేసు దేవుని కుమారుడు (హెబ్రీయులకు 1:1, 2 చూడు), అయితే ఆయన ఇశ్రాయేలీ యౌవనస్థురాలైన మరియ అను పేరుగల స్త్రీకి కూడా కుమారుడైయున్నాడు (మత్తయి 1:18–25; లూకా 1:26–38; 2:1–7; గలతీయులకు 4:4), మరియు అందుచే అబ్రహాము యొక్క సంతానమై యుండెను.

క్రీస్తు రాకడకొరకైన దేవుని ప్రణాళిక మరియు సిద్ధపాటు గురించి పాత నిబంధన

కేంద్రీకరించింది. "యాజక రూపమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను" ఏర్పాటు చేయుటచే దేవుడు తన ప్రణాళికను నెరవేర్చెను (నిర్గమకాండము 19:6బి). యిక్కడ పేర్కొన్న జంట పదములు రెండు నియమములను నొక్కిచెప్పుచున్నవి. పరుశుద్ధ జనముగా, ఇశ్రాయేలు ప్రత్యేకించబడియున్నది, దేవుని ప్రజలుగా ఉండుట అనగా యేమైయున్నదో అర్ధము వివరించు ఉదాహరణయై యున్నది. యాజక రూపమైన రాజ్యముగా, దేవునికి మరియు మిగతా ప్రపంచమునకు – ఈ ప్రజలు లోకములోనికి ఆయన కుమారుని తీసుకొని వచ్చు ప్రాముఖ్యమైన పనికొరకై ఎంపిక చేయబడని వారునకు మధ్య ఇశ్రాయేలు వారధిగా నుండెను.

నిర్గమమునకు మధ్య, మోషే ధర్మశాస్త్రము (నిబంధన)ను ఇచ్చుటతో, ఆ దేశము రూపొందుట మరియు దాని ఉద్దేశము వెల్లడియగుటను మనము చూతుము. మోషే ద్వారా ఇయ్యబడిన ధర్మశాస్త్రము, కేవలము ఇశ్రాయేలు ప్రజలకొరకు మాత్రమే ఉద్దేశించబడెను మరియు దేవుని ప్రణాళికను ముందుకు (ప్రగతికి) తీసుకొని పోబడుటకు రూపొందించబడెను. యింకను, మోషే ధర్మశాస్త్రము శాశ్వతముగానుండిపోవుటకు ఎన్నడు ఉద్దేశించబడలేదు. ఈ క్రింది పేర్కొన్న లేఖన భాగములు ఈ వాస్తవములను వివరించును:

> అప్పుడు మోషే రక్తమును తీసుకొని *ప్రజలమీద* ప్రోక్షించి – యిదిగో యీ సంగతులన్నిటి విషయమై *యెహోవా మీతో చేసిన నిబంధన రక్తము* యిదే అని చెప్పెను (నిర్గమకాండము 24:8; నొక్కిచెప్పింది నాది).

> *ఇశ్రాయేలీయులు తమ తరతరములకు* విశ్రాంతి దినాచారమును అనుసరించి ఆ దినమునాచరింపవలెను; *అది నిత్య నిబంధన. నాకును ఇశ్రాయేలీయులకును అది ఎల్లప్పుడును గురుతై యుండును;* ఏలయనగా ఆరు దినములు యెహోవా భూమ్యాకాశములను సృజించి యేడవదినమున పని మాని విశ్రమించెనని చెప్పుము (నిర్గమకాండము 31:16, 17; నొక్కి చెప్పింది నాది).

> ఇదిగో నేను ఇశ్రాయేలు వారితోను, యూదావారితోను క్రొత్త *నిబంధన చేయు దినములు* వచ్చుచున్నవి; ఇదే యెహోవా వాక్కు. అది ఐగుప్తులోనుండి వారిని రప్పించుటకై నేను వారిని చెయ్యి పట్టుకొనిన దినమున, *వారి పితరులతో నేను చిసిన నిబంధన వంటిది కాదు*; నేను వారి పెనిమిటినైనను వారు ఆ నిబంధనను భంగము చేసికొనిరి; యిదే యెహోవా వాక్కు. ఈ దినములైన తరువాత ఇశ్రాయేలువారితోను యూదా వారితోను చేయబోవు నిబంధన యిదే, వారి మనస్సులలో నా ధర్మవిధి ఉంచెదను, వారి హృదయముమీద దాని వ్రాసెదను. యెహోవా వాక్కు ఇదే. నేను వారికి దేవుడనై యుందును. వారు నాకు జనులగుదురు, వారు మరి ఎన్నడును – యెహోవాను గూర్చి బోధనొందుదము అని తమ పొరుగువారికి గాని తమ సహోదరులకుగాని ఉపదేశము చేయరు; నేను వారి దోషములను క్షమించి వారి పాపములను ఇకనెన్నడును జ్ఞాపకము చేసికొనను గనుక అల్పులేమి ఘనులేమి అందరును నన్నెరుగుదురు; ఇదే యెహోవా వాక్కు (యిర్మీయా 31:31–34; నొక్కి చెప్పింది నాది).

ఈ లేఖన భాగములు పాత నిబంధన ఒక ప్రత్యేకమైన ఉద్దేశము, కాలము మరియు ప్రజలకు పరిమితము చేయబడెనని నిర్ధరించుచున్నవి. ఈ అవగాహన కొరకైన ఆధారము యూదా ప్రజల యొక్క ఆచారములతోను కనుగొనబడను. వారి చరిత్ర, ప్రత్యేకించి క్రీస్తు శకము మొదటి శతాబ్ద కాలమునందు, వారి ధర్మశాస్త్రము యిక్కడ పేర్కొన్నట్టుగా పరిమితులు కలదిగా దృష్టించిరని తెలుపుచున్నది. యూదా మతము విస్తరించి యుంటుండగా, అనేక

మంది యూదేతరులు, లేదా అన్యులు, ఒకే ఒక నిజమైన దేవునిని ఆరాధించుటకు ఆశను కలిగియుండిరి. అయితే కొన్ని ముఖ్యమైన పరిమితులతో దీనిని యూదులు అనుమతించిరి. ఈ పరిమితులు మతమార్పిడి ప్రక్రియ ద్వారా మరియు యూదా మతములోనికి మార్పు చెందుట ద్వారా వచ్చిన అన్యులకు మాత్రమే ఎత్తివేయబడెను. యూదులు ఈ ప్రక్రియ జరుగవలెనని గట్టిగా చెప్పిరి. ఎందుచేతననగా, ధర్మశాస్త్రము కేవలము ఇశ్రాయేలు జనులకు మాత్రమే ఉద్దేశించబడెనని వారికి తెలియును.

## క్రొత్త నిబంధన: నిబంధనల మార్పైయున్నది

యేసు ప్రభువుగా, సర్వాధికారము గలవానిగా వచ్చుట, యిక ఎంత మాత్రమును పాతనిబంధన ఏ వ్యక్తికైనను వర్తించవనే ఉద్దేశమును, క్రొత్త నిబంధన బోధించుచున్నది. పౌలు ఎఫెసీయులకు 2వ అధ్యాయమునందు అన్యులను ప్రోత్సహించుటకు ఈ సత్యమును ఆధారము చేసుకొనెను. ఆయన యేసు రాకకు ముందున్న తమ స్థితిని వారికి జ్ఞాపకము చేసెను:

> ఆ కాలమందు ఇశ్రాయేలుతో సహపౌరులుకాక, పరదేశులును, వాగ్దాన నిబంధనలు లేని పరజనులును, నిరీక్షణలేనివారును, లోకమందు దేవుడులేని వారునైయుండి, క్రీస్తుకు దూరస్థులై యుంటిరని మీరు జ్ఞాపకము చేసుకొనుడి. అయినను మునుపు దూరస్థులైనవారు ఇప్పుడు క్రీస్తుయేసునందు క్రీస్తు రక్తమువలన సమీపస్థులైయున్నారు (12, 13 వచనాలు).

ఈ మార్పుకుగల కారణము యేమైయున్నదనగా, క్రీస్తు "విధి రూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును, తన శరీరమందు కట్టివేయుట చేత (కొట్టివేసి) ... ఈ యిద్దరిని తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించి, ... సమాధానపరచెను" (14, 15 వచనాలు). పాత నిబంధన క్రింద ధర్మశాస్త్రము అన్యులను "ఇశ్రాయేలుతో సహ పౌరత్వం" నుండి వేరు చేసెను, అయితే విశ్వాసమును అనుసరించుట కొరకైన మార్గదర్శిగా వేరొకటి దాని స్థానంలో తేబడెనని పౌలు చెప్పెను.

హెబ్రీయులకు వ్రాసిన పత్రిక, క్రీస్తునందలి తమ విశ్వాసమును త్యజించు అంచున ఉన్న యూదా క్రైస్తవులను ప్రోత్సహించుటకు వ్రాయబడిన పత్రిక, పాత నిబంధననుండి క్రొత్త నిబంధనకు పరివర్తన చెందు (మార్పు చెందుట) పై కేంద్రీకరించబడును. హెబ్రీయులకు 8:8-12నందు పరిశుద్ధాత్మ ప్రేరేపణగల గ్రంథకర్త యిర్మీయా 31:31-34నందలి లేఖన భాగమును మొదటి నిబంధన లోపము లేనిది కాదు అని మరియు దాని స్థానంలో మరొకటి ప్రవేశపెట్టబడవలెనని ఋజువు చేయుటకు పేర్కొనెను. ఆయన 13వ వచనమందు క్లుప్తీకరించెను: "ఆయన క్రొత్త నిబంధన అని చెప్పుట చేత మొదటిది పాతదిగా చేసియున్నాడు. ఏది పాతగలి ఉడిగి పోవునో అది అదృశ్యమగుటకు సిద్ధముగా ఉన్నది." యేసు క్రీస్తు ద్వారా ఒప్పందము చేయబడిన క్రొత్త నిబంధన పాతనిబంధన స్థానంలో వచ్చెను (హెబ్రీయులకు 9:15-17; 10:8-10).

నిబంధనల మార్పుకు మరియు యేసు రాకకుగల సంబంధమును క్రీస్తు మోషే కంటె శ్రేష్ఠమైనవాడు అనే రచయితల తొలి బోధకు ఎదురు చూడాలి.

> ఇందువలన, పరలోక సంబంధమైన పిలుపులో పాలుపొందిన పరిశుద్ధ సహోదరులారా, మనము ఒప్పుకొనిన దానిని అపొస్తలుడును ప్రధాన యాజకుడునైన యేసు మీద లక్ష్యముంచుడి. దేవుని యిల్లంతటిలో మోషే నమ్మకముగా ఉండినట్టు, ఈయన కూడ తన్ను నియిమించిన వానికి నమ్మకముగా ఉండెను. ప్రతి యిల్లును ఎవడైనను ఒకనిచేత కట్టబడును; సమస్తమును కట్టినవాడు దేవుడే. ఇంటికంటె దానిని కట్టినవాడెక్కువ ఘనత పొందినట్టు, ఈయన మోషేకంటె ఎక్కువ మహిమకు అర్హుడుగా ఎంచబడెను. ముందు చెప్పబోవు సంగతులకు సాక్ష్యార్థముగా మోషే పరిచారకుడై యుండి దేవుని యిల్లంతటిలో నమ్మకముగా ఉండెను, అయితే క్రీస్తు కుమారుడైయుండి, ఆయన యింటిమీద నమ్మకముగా ఉన్నాడు; ధైర్యమును నిరీక్షణవలని ఉత్సాహమును తుదమట్టుకు స్థిరముగా చేపట్టినయెడల మనమే ఆయన యిల్లు (హెబ్రీయులకు 3:1–6).

సందేశము స్పష్టముగా ఉన్నది: పాతనిబంధన, దేవుని యెదుట ఎట్లు ప్రజలు జీవించవలెనో పరిపాలించు ఆజ్ఞలుగల నిబంధనగా ఇక ఎంత మాత్రమును అమలులో లేదు. యేసు మోషే మీద ప్రభువైయున్నాడు.

## ముగింపు

అనగా పాత నిబంధన మనకు ఎంతమాత్రమును విలువైనవి కాదని దీని అర్థమైయున్నదా? కాదు. దాని యొక్క పుటలను మనము చదువుచుండగా, మనము దేవుని యొక్క గుణలక్షణములను మరియు ఆయనతో నిబంధనను ప్రజలు చేసుకొనినప్పుడు ఏమి ఆయన ఆశించునో మరింత అర్థము చేసుకొందుము. క్రీస్తును సిద్ధము చేయుటకు ఏమి అవశ్యకమాయెనో మరియు ఎందుకు అట్టి సిద్ధపాటు అవశ్యకమాయెనో మనము చూతుము. ఎట్లు దేవుడు విశ్వాసులతో వ్యవహరించెనో చూచుటచే మరియు ఆయన తన వాగ్దానములను నెరవేర్చెనో యెరుగుటచే మనము శక్తినొందుదుము. అదే విధముగా దానికి భిన్నముగ, దేవుని యొక్క వాక్యమును తీవ్రముగా (seriously) పరిగనించనప్పుడు ఏమి సంభవించునో వాటికి సంబంధంచి మనము హెచ్చరించబడితిమి.

ఈ సంగతులన్నియు వాస్తవమైనప్పటికిని, పాత నిబంధన యొక్క జీవితము మరియు ఆరాధనకు ప్రత్యేకించిన నియమ నిబంధనలు నేడు ప్రజలకు వర్తించవు. మొదటి నిబంధన దాని ఉద్దేశమును నెరవేర్చెను: క్రీస్తు కొరకు లోకమును సిద్ధము చేయుట, దేవునితో సంబంధము కలిగి జీవించుట అనగా ఏమి అర్థమైయున్నదో తెలుపుట, మరియు దేవుని కృప ఎంత అత్యంతావశ్యకమైనదో తెలుపుట. ఏమైనప్పటికి, ఇప్పుడు యేసునకు సమస్త అధికారము ఇయ్యబడెను (మత్తయి 28:18). ఎవని చేతనైతే ఈ లోకము తీర్పుతీర్చబడవలెనో ఆయనను దేవుడు నియమించును (అపొస్తలుల కార్యములు 17:30, 31). మనము యేసు మాటలచే తీర్పు తీర్చబడుదుమని చెప్పినప్పుడు దీనిని యేసు అర్థము చేసుకొనెను (యోహాను 12:48). ఆయన నిబంధనతో మరి ఏ యితర నిబంధనను, మోషే ధర్మశాస్త్రముతో కలిపి, అంటు కట్టవలసిన అవసరత లేదు. మనము దేవునికి చేయుటకు మనము ఏమి చేసినను యేసు నామమున తప్పక చేయవలెను (కొలస్సయులకు 3:17). ఆయనే "మార్గము, సత్యము, జీవమునై యున్నాడు" (యోహాను 14:6బి), మనకు రక్షణ కొరకు యేకైక నామము (అపొస్తలులు కార్యములు 4:10–12). ఆయన యెదుట తల వంచుదము మరియు మోషే కంటెను కూడా ఆయనను ప్రభువుగా సేవించుదము.

## సూచనలు

[1]ఇది Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 3d ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 827-29 నందు ముఖ్య నిర్వచనము యొక్క సారాంశమై యున్నది. [2]Ibid., 998. William Barclay *teleios* గూర్చి చర్చించెను, *telos* యొక్క విశేషణ రూపకము, ఈ పదములపై ఆయన అభిప్రాయములలో మత్తయి 5:48నందు “పరిపూర్ణుడు” (perfect) అని అనువాదము చేయబడినది. (William Barclay, *The Gospel of Matthew,* vol. I, rev. ed., The Daily Study Bible Series [Philadelphia: Westminster Press, 1975], 177-78.) [3]సబ్బాతునకు సంబంధించి పాత నిబంధన యొక్క పాత్రను అర్థము చేసుకొనుట ప్రత్యేకించి ముఖ్యమైయున్నది. ఆది సంఘమునకు ఆరాధన దినము ఆదివారమై యున్నది. యేడవ దినము కాదు. సబ్బాతు క్రైస్తవులకు వర్తించదు (కొలస్సయులకు 2:16 చూడు), అయితే దేవుడు తన ప్రజలు ఆరాధనకు ఒకే దినముపై దృష్టించవలెనని కోరుచున్నాడు. (ప్రకటన 1:10 నందు “ప్రభువు దినము” అని యోహాను యొక్క వ్యక్తీకరణము పరిగణించుము.) క్రొత్త నిబంధనలో భిన్నముగా అన్వయించబడిన, నియమము నాల్గవ ఆజ్ఞ మాత్రమే కాదు. ఆరవ ఆజ్ఞయొక్క నియమము (“నరహత్య చేయకూడదు”; నిర్గమకాండము 20:13). క్రొత్త నిబంధనలో చేర్చబడినప్పటికిని ధర్మశాస్త్రముచే ఆవస్యకమైనదానికంటె క్రైస్తవ ఆచరణ కొద్దిగా భిన్నమైనది (మత్తయి 5:21, 22 చూడు).